TIMES OF VARTHA (08-01-24)fF_times of varha main (13-2).qxd 1/8/2024 6:34 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | సోమవారం, 08 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 185 | పేజీలు 06 | వెల : 6/-


## వందల ఎకరాల భూమి ఎక్కడిది..?



5లో..


డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పై తీవ్ర విమర్శలు చేసిన చిన్న గూడూరు మండల బీఆర్ఎస్ జడ్పీటీసీ


బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన జడ్పీటీసీ మూల సునీతా మురళీధర్ రెడ్డి

తనతో నియోజక వర్గంలోని నాయకులు బయటకు వస్తున్నారని వెల్లడి

## రెవెన్యూ శాఖలో విధులు లేక
# బోసిపోతున్న ఆర్డీఓ కార్యాలయాలు

- విధులు లేని సిబ్బందికి లక్షల్లో వేతనాలు చెల్లిస్తున్న ప్రభుత్వం
- ఆయా రాం...గయారాం.. సిబ్బంది దినచర్య..
- కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ శాఖలో ప్రక్షాళనకు అడుగులు వేసేనా?



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి ప్రత్యేక ప్రతినిధి

నాడు రెవిన్యూ శాఖలో పేరుకుపోయిన అవినీతి అక్రమాలను రూపు మాపేందుకు నాటి ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు భూ రెవెన్యూ చట్టంలో తీసుకొచ్చిన పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి సంచలనం సృష్టించారు. అదే విధంగా కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని రెవెన్యూ శాఖలో నెలకొని ఉన్న అవినీతిని రూపుమాపేందుకు, పారదర్శకతను అందించేందుకు, రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్ఓఆర్ చట్టంలో మార్పులు తీసుకొచ్చి వీఆర్వో వ్యవస్థను రద్దు చేస్తూ సంచలమైన నిర్ణయాన్ని తీసుకొన్నారు. అప్పట్లోనే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆర్‌డిఒ కార్యాలయాల్లో విధులు లేక బోసిపోతున్న కార్యాలయాల సిబ్బందిని ఇతరేతర శాఖలలో భర్తీ చేసేందుకు తీసుకున్న నిర్ణయం అన్యోహన్యంగా వాయిదా వేసిన విష యం తెలిసిందే.

ఈ నేపథ్యంలో అనాదిగా రాష్ట్రంలో కొనసాగుతున్న తహసీల్దార్, ఆర్డిఓ, జాయింట్ కలెక్టర్ కోర్టులలో సంవత్సరాల తరబడి భూ సంబంధిత కేసుల పరిష్కారానికి నోచు కోవడం లేదని భావించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా కలెక్టర్/ చైర్మన్ సారథ్యంలో చారిత్రాత్మకమైన జిల్లా ల్యాండ్ ట్రిబ్యునల్ లను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రిగా చర్చల్లో ఉండిపోయారు. అప్పట్లో కెసిఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై పలు విధాలుగా విమర్శలు వచ్చినప్పటికీ ల్యాండ్ ట్రిబ్యునల్స్‌లను బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తహసిల్దార్, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, సిసిఎల్ఏ స్థాయిల లో నిర్వహించే భూ సంబంధిత కేసులున్నప్పటికీ, వాటన్నిటిని ల్యాండ్ ట్రిబ్యునల్స్‌ల పరిధిల్లో తీసుకొని వచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కి దక్కింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో కలిగి ఉన్న ఆర్డీ వో కార్యాలయాల సిబ్బందికి విధులు లేక ఇష్టానుసారంగా కార్యాల యాలకు వచ్చి షరామామూలుగా సంతకాలు పెట్టడం, సమయం కాగానే వారి వారి పట్టణాలకు వెళ్లిపోవడం జరుగుతుందని ప్రజల ఆరోపిస్తున్నారు. స్థానికంగా ఏ అధికారి ఉండకపోయినప్పటికీ ఆయా పట్టణాల పరిధిలో ఉన్న ఇంటి అద్దెల ప్రకారం హెచ్ఆర్ఏ అలవెన్స్ లను పొందటం పరిపాటిగా మారడంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం ఏర్ప డుతుందని ప్రజల భావిస్తున్నారు. ఇదిలా ఉండగా కెసిఆర్ ప్రభు త్వం ఏర్పాటు చేసిన ల్యాండ్ ట్రిబ్యూనల్ ప్యానల్ అధికారులు కేసులను సమగ్రంగా విచారించకుండా, త్వరితగతిన కేసుల పరిష్కారంతో ఏకపక్ష అభిప్రాయా లు, విధానాలతో పరిష్కరించే విధానం సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకమని తెలంగాణ హైకోర్టు కేసిఆర్ ప్రభుత్వ పనితీరుపై అక్షింత లు వేసిన, అవేమి తన ప్రభుత్వానికి పట్టన ట్లు వివరించిన కేసీఆర్ ఒక్క కలం పోటు తో వీఆర్వో వ్యవస్థను మంగళం పాడారు. అనంతరం కెసిఆర్ తనదైన శైలిలో యాజమాన్య హక్కుల చట్టం (ఆర్ ఓఆర్) చట్టాన్ని సవరణలు తెస్తూ తీసుకున్న నిర్ణయంతో ధరణి ఏర్పడింది. రెవెన్యూ కార్యక్రమాలలో నిమగ్నమై పని చేసే తహసీ ల్దార్లను సబ్ రిజిస్టార్లుగా మార్చిన ఘనత కెసిఆర్ దే అని పలువురు మేధావులు విమర్శిస్తున్నారు. ప్రతిపక్షాలు ధరణిలో ఉన్న లోపాలను ఎప్పటికప్పుడు ఎండగట్టుతూ ఉద్యమాలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పని పాట లేని రెవెన్యూ డివిజనల్ అధికారు ల కార్యాలయాలలో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సిబ్బందికి ఎటువంటి రెవెన్యూ కార్యక్రమాలకు సంబంధించిన విధులు లేకున్నా వారికి ప్రభుత్వాలు చెల్లిస్తున్న వేతనాలతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు లోటు ఏర్పడుతున్న సంగతి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలుసుకోకపో వడంతో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులకు గురవుతుందని పలువురు ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అభినవ యువ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్డీవో వ్యవస్థను రద్దుచేసి, ఇతరేతర ప్రభుత్వ శాఖలలో ఆ సిబ్బంది నియ మించి ఆర్థిక లోటు నివారణ చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుం టారా అన్న విషయంపై రాష్ట్ర ప్రజలు వేచి చూడాల్సిందే..?

## కొన్నిచోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చితే బాగుండేది

పార్లమెంటు ఎన్నికల్లో పొరపాట్లు జరగనివ్వం

కేసీఆర్ పట్ల ప్రజల్లో అభిమానం చెక్కుచెదరలేదు

జహీరాబాద్ లోక్‌సభ సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
కొన్నిచోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చి ఇతరులకు అవకాశం ఇచ్చి ఉంటే బాగుండేదనే అభిప్రాయం బలంగాఉందని భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తరహా పొరపాట్లు పార్లమెంటు ఎన్నికల్లో జరగనివ్వమని స్పష్టం చేశారు. పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా ఆదివారం తెలంగాణభవన్‌లో జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలతో జరిగిన భేటీలో కేటీఆర్ ప్రసంగించారు. కేసీఆర్ పట్ల ఉన్న సానుభూతి, కాంగ్రెస్‌కు దూరమైన వర్గాలు పార్లమెంటులో బీఆర్ఎస్ విజయానికి బాటలు వేస్తాయన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో రెండు జాతీయపార్టీలతో జరిగే త్రిముఖ పోటీ బీఆర్ఎస్‌కే అనుకూలిస్తుందన్నారు.

### కాంగ్రెస్‌కు ఓట్లేసిన వారిలో పునరాలోచన:

అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అప్రతిష్ట మూటకట్టుకుందని, ప్రజల నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలకు నిరసన సెగ ఎదురవుతోందని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేసిన వారు పునరాలోచనలో పడ్డారని, అప్పులను బూచిగా చూపి హామీల నుంచి రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. జిల్లాల సంఖ్య తగ్గించేందుకు రేవంత్ కమిషన్ వేస్తామంటున్నారని, కొత్త జిల్లాలు రద్దు చేస్తే ప్రజలు ఊరుకుంటారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం మీద విమర్శల విషయంలో తొందరపడటం లేదని, బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ విమర్శలు చేస్తే వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు.

మిగతా 6లో..

## సంకెళ్లు తెంచి..
# స్వేచ్ఛను పంచాం

గుండెల్లో పెట్టుకున్నారు.. గుర్తుండేలా పనిచేస్తా

నెలరోజుల ప్రస్థానం తృప్తినిచ్చింది

ప్రజల ఆకాంక్షలను నిజం చేస్తూ.. ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులేస్తూ..

నెలరోజుల పాలనపై సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సంకెళ్లను తెంచి, స్వేచ్ఛను పంచి, జనం ఆకాంక్షలను నిజం చేస్తూ సాగిన నెల రోజుల ప్రభుత్వ ప్రస్థానం తృప్తినిచ్చిందని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. సేవకులమే తప్ప పాలకులం కాదన్న మాట నిలబెట్టుకుంటూ, పాలనను ప్రజలకు చేరువ చేస్తూ, అన్నగా నేనున్నానని హామీ ఇస్తూ, సాగిన ఈ నెల రోజుల ప్రయాణం కొత్త అనుభూతిని ఇచ్చిందని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. పేదల గొంతుక వింటూ, యువత భవితకు దారులు వేస్తూ, మహాలక్ష్ములు మన ఆడబిడ్డల మొఖంలో ఆనందాలు చూస్తూ, రైతుకు భరోసా ఇస్తూ సాగిన నెల రోజుల నడక ఉజ్వల భవిత వైపునకు అడు గులు వేస్తోందని చెప్పారు. పెట్టుబడులకు కట్టుబడి ఉన్నామంటూ, పారిశ్రామిక వృద్ధికి పెద్దపీట వేస్తూ, నగరాల అభివృద్ధికి నగిషీలు చెక్కుతూ, మత్తులేని చైతన్య తెలంగాణ కోసం గట్టి పట్టుదలతో నెల రోజుల పాలన బాధ్యతగా సాగిందన్నారు. రేవంతన్నగా నన్ను గుండెల్లో పెట్టుకుని, తెలంగాణ గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా ఇక ముందు కూడా నా బాధ్యత నిర్వర్తిస్తానంటూ సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్‌ను ముగించారు.

## ఈ నెలలోనే
# మోదీ సభలు

ఒకటి ఉత్తర తెలంగాణలో..

మరొకటి దక్షిణ తెలంగాణలో

లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి ప్రణాళిక...

10 సీట్ల గెలుపే టార్గెట్

ప్రారంభమైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి బీజేపీ సన్నద్ధమవుతోంది. ఈ నెలలోనే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రాష్ట్రంలో రెండు బహిరంగసభల్లో పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఉత్తర తెలంగాణలో ఒకటి, దక్షిణ తెలంగాణలో మరో సభకు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంతి కిషన్‌రెడ్డి అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్‌బన్సల్,

మిగతా 6లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
08-01-2024


## పేద ప్రజలకు సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చా



**నిజామాబాద్ అర్బన్ ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పేద ప్రజలకు సేవ అందించేందుకే రాజకీయాల్లోకి వచ్చానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. అర్బన్ శాసనసభ్యులు గా ఎన్నికైన సందర్భంగా హైదరాబాద్ లోని చందానగర్ లో శ్రీ తెలంగాణ వాసవి ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు నేను రాజకీయాల్లోకి వచ్చింది సమాజ సేవ చేయడానికే అని, వాసవి మత బిడ్డగా ప్రజలకు నిత్యం సేవ చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నానన్నారు. కేంద్రంలో మోదీ ఓబీసీ రెసర్వేషన్ ద్వారా ఎంతో మంది ఆర్యవైశ్య సోదరా, సోదరిమనులకు లాభం చేకూరింది అన్నారు. నన్ను అర్బన్ లో భారీ మెజా

## పథకం ప్రకారమే ప్రియునితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

**ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు**

**48 గంటల్లో చేదించిన పోలీసు అధికారులను**

**అభినందించిన సిపి కల్మేశ్వర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ నగర శివారులోని మల్కాపూర్ తండా శివారులో గల అడవిలో ఈనెల 5న హత్య కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ టౌన్ ఏసిపి ఎం. కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 5న ఒక గుర్తు తెలియని 30 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు ఉన్న వ్యక్తిని ఎవరో కత్తితో గొంతు కోసి చంపినట్లుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ హత్యపై నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. తదుపరి విచారణలో నిజామాబాద్ రూరల్ ఎస్సై మహేష్, నిజామాబాద్ రూరల్ ఎస్సై వెంకట నారాయణ.. డాగ్ స్క్వాడ్ క్లూస్ టీం లను పిలిపించి వారి సహాయంతో దర్యాప్తును వేగవంతం చేశారన్నారు. హత్యకు గల కారణాలను అన్ని కోణాల్లో దర్యాప్తు చేసినట్లు ఆయన వివరించారు. మృతుని కుడి చేతికి గల పచ్చబొట్టు ద్వారా మృతుడు గురుధాకర్ సయాజి (35)గా నిజామాబాద్ నగరంలోని ఇంద్రాపురం నగర వాసిగా గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా మృతుని భార్య అశ్విని ఇద్దరు సొంత బావ మరదలు. వీరిద్దరి మధ్య కొద్ది నెలలుగా వివాహేతర సంబంధం ఉందని, మృతుడైన గురుదాస్ సయాజి మద్యానికి బానిసై అశ్వినిని వేధించాడని, అతని వేధింపులు ఎక్కువ కావడంతో అశ్విని తన బావ రాయ్ సయాజితో కలిసి చంపుదామని పథకం వేశారన్నారు. మల్లారం రిజర్వు ఫారెస్ట్ ఏరియాలో చంపాలని భావించి పథకం వేశారన్నారు. ఈ క్రమంలో ఈ నెల 3న



గురుధాకర సయ్యాజి తన భార్య అశ్వినిని కొట్టి బయటకు వచ్చాడు. ఆ తర్వాత అశ్విని రామ్ సయాజి కి ఫోన్ చేసి తన భర్తను హతమార్చాలని కోరిందన్నారు. దాంతో గురుదాకర్ కలిసి రామ్ సాయి ఇద్దరు కలిసి మద్యం సేవించారని, మల్లారం రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాకు తీసుకెళ్లి గొంతు కోసి చంపాడన్నారు. అక్కడి నుంచి ఇంటికి వెళ్ళిపోగా పోలీసులను అశ్విని తప్పుదోవ పట్టించాలని చూసిందన్నారు. కానీ నిందితులు రామ్ సయాజి, అశ్వినిని ఆదివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో సౌత్ రూరల్ సిఐ వెంకటనారాయణ, నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. మహేష్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ మర్డర్ కేసును 48 గంటల్లో చేదించిన పోలీస్ అధికారులను సిపి కల్మేశ్వర్ అభినందించారని ఏసీపి కిరణ్ కుమార్ తెలిపారు

## క్రీడా పోటీలో ప్రతిభ చాటిన విశ్రాంత ఉద్యోగులు




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

గుజ్జుల సుధాకర్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాస్టర్స్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2024 రాష్ట్ర స్థాయి 9వ క్రీడా పోటీలను హైదరాబాద్ లో నిర్వహించారు. శనివారం నిర్వహించిన షటిల్ పోటీలలో నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణానికి చెందిన విశ్రాంత మండల విద్యాధికారి బాల గంగాధర్, హన్మంతరావు లు ఉత్తమ ప్రతిభ కనబరిచి రన్నర్స్ గా నిలిచారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విజేతలకు బహుమతులను అందజేశారు.

## కన్నుల పండుగగా కండోభా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం కల్దుర్కి గ్రామ కుర్మ సంఘం అధ్వర్యంలో ఆదివారం కండోభా మందిర 18వ వార్షి కోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహిళలు మంగళహారతులతో స్వామి వారికి ఘనంగా స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పల్లకి సేవ కొన సాగించారు.రాత్రి భజనలు, కీర్తనలు,జాగ రణ చేయడం జరు గుతుందని కుల పెద్దలు తెలి పారు. భక్తులకు సోమవారం పెద్ద ఎత్తున అన్నదాన కార్య క్రమం నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ కు అవార్డుల పంట

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గత 6 నెలలుగా నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలకు గాను రీజియన్ కాన్ఫరెన్స్ లో రీజియన్ చైర్మెన్ శంకర్ ఇందూర్ క్లబ్ కు అవార్డులు ప్రధానం చేశారు. ఆదివారం లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వైటల్ రీజియన్ -3 మీట్ కార్యక్రమం అమృత గార్డెన్స్ లో నిర్వహించారు. ఇందులో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ గత ఆరు నెలలుగా చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా అవార్డులు అందజేశారు. ఇందులో భాగంగా మంత్లీ రిపోర్టింగ్, ఉమెన్ హైజీన్ అవగాహన, ఇంటిమేట్ వాష్ పంపిణీ, ఉచిత ఆరోగ్య పరీక్షలు, హంగర్ రిలీఫ్, డయాబెటిక్ క్యాంప్, కాన్సర్ అవగాహన, హరితహారం, కార్యక్రమం తదితర విభాగాల్లో ఇందూరు క్లబ్ కు సుమారు 22 అవార్డులు దక్కాయి.ఎక్సలెంట్ బ్యానర్ ప్రెజెంటేష, ఎక్సలెంట్ స్క్రాప్ బుక్ అవార్డులు వచ్చాయి. వ్యక్తిగత విభాగంలో ఎక్సలెంట్ అధ్యక్షునిగా విజయానంద్, ఎక్సలెంట్ కార్యదర్శిగా చింతల గంగాదాస్, ఎక్సలెంట్ కోశాధికారిగా మచ్చ రవీందర్, ఉత్తమ లయన్ గా అబ్బాయి లింబాద్రి, ఉత్తమ జోన్ ఆఫీసర్ గా రమేష్ బాబు, ఉత్తమ కేబినెట్ ఆఫీసర్లుగా యాదగిరి, లక్ష్మి నారాయణ,కరిపె రవీందర్, గురుప్రసాద్, తాటికొండ సత్యనారాయణ ఇందూర్ క్లబ్ నుంచి వ్యక్తిగత అవార్డులు అందుకున్నారు.

## మున్నూరుకాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మున్నూరు కాపుల ఐక్యమత్యంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ స్పష్టం చేశారు. ఆదివారం బోధన్ పట్టణంలోని రాకాసీపేట్ మున్నూరుకాపు సంఘంలో బోధన్ పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బీర్కూర్ బుజ్జి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘంలో ఏర్పాటుచేసిన సమావేశంలో గంగాశంకర్ మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎవరు ఏ పార్టీలో ఉన్నప్పటికీ మున్నూరు కాపు సంఘం ప్రతినిధిగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అప్పుడే సంఘం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు.గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి మున్నూరుకాపులో బీద కుటుంబాలను ఆదుకునేందుకు ప్రణాళికలను రూపొందించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. మున్నూరుకాపు సంఘం అభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరు తమ వంతుగా కృషి చేయాలని అన్నారు. తాను ఎల్లప్పుడూ ముందుంటానని గంగాశంకర్ హామీ ఇచ్చారు. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం క్యాలెండర్ ముద్రణకు సహకరించిన దాతలను, సమావేశ నిర్వహణకు చేయూతనిచ్చిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు బోధన్ పట్టణ కార్యదర్శి మాసుల శ్రీను, ఉపాధ్యక్షులు సాయిలు, గంగాధర్, ఎంఎల్ బాబు, యూత్ అధ్యక్షులు యేషాల రవి, ఎర్రం సాయిలు, బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సంజీవ్, మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు కంజర్ వినాయకరాజు, నవీన్, అజయ్, నర్సింగ్ తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఏబీవీపీ యువజనోత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏ బీ వీ పీ తెలంగాణ యూని వర్సిటీ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, సుభాష్ చంద్ర బోస్‌ల జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న క్రీడోత్సవాలు ఘనంగా కొనసాగుతున్న. ఇందులో భాగంగా నాలుగవ రోజు ముఖ్య అతిథిగా ఏబీవీపీ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు ఇందురు విభాగ్ ప్రముఖ్ రెంజర్ల నరేష్ పాల్గొన్నారు.కార్య క్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లా డుతూ క్రీడలలో యువతి యువకులు అందరూ ముదు వుండాలని,స్వామి వివేకానంద, సుభాష్ చంద్ర బోస్‌లను ఆద ర్శంగా తీసుకొని ముందుకు సాగా లన్నారు.ఆటలు కలిసి ఆడి నట్టే సమాజంలో కూడా అందరూ కలిసి మెలసి వుండాలని, కులమత బేధం లేకుండా ఉ ండాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగరాజు, నాయకులు సాయి కుమార్,అమృత్‌చారి,హరిక్రిష్ణ,నరేష్, ప్రమోద్, సింహాద్రి, నరసింహ తదితరులు పాలొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు జయప్రదం చేయాలి

**ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు సమర్ధవంతంగా అమలు చేయాలి**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఐద్వ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సంక్రాంతి ముగ్గుల పోటీలను జయప్రదం చేయాలని, అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను సమర్ధవంతంగా అమలు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుజాత,అనిత అన్నారు.నిజామాబాద్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత,జిల్లా అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని దీనికి పెద్ద ఎత్తున మహిళలు ముందుకు వచ్చే వారి నైపుణ్యాన్ని ప్రదర్శించాలని కోరారు. అదేవిధంగా ఈ ప్రభుత్వం ఏదైతే ఆరు పథకాలను ప్రకటించిందో వాటిని అమలు జరపాలని, తెల్ల రేషన్ కార్డు చాలామంది నిరుపేదలకు లేదని,రేషన్ కార్డు త్వరగా నిరుపేదలకు అందించాలని,మహాలక్ష్మి పథకాన్ని ప్రతి మహిళకు అందే విధంగా చూడాలన్నారు.ఏదైతే నిరుపేదలు విద్య వైద్యానికి దూరమై ఇబ్బందులు పడుతున్నారో విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి ప్రభుత్వం పెట్టాలని ఐద్వా మహిళా సంఘం తరఫున విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంజుల, లావణ్య, కల్పన,అనీషా రజియా,శ్రీదేవి,యశోద తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కబడ్డీ టోర్నీ విధుల్లో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



కామారెడ్డి జిల్లాలో జరుగుతున్న జాతీయస్థాయి అండర్ 17 బాలుర కబడ్డి ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా లోని వ్యాయామ ఉపాధ్యాయులు విధులకు కేటాయించబడ్డారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 7 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలు ఆదివారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొత్తం 44 రాష్ట్రాలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పరిధిలో ఉండగా అందులో నుంచి 28 జట్లు తమ రిజిస్ట్రేషన్ ను నమోదు చేసుకొని రిపోర్ట్ చేసినట్లు కామారెడ్డి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల నిర్వహణ కార్యదర్శి షేక్ నయాబ్ రసూల్ తెలిపారు. అయితే ఈ టోర్నీ కోసం నాలుగు కోర్టుల కోసం మ్యాట్లు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మ్యాచ్ నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు, ఆటంకాలు కలగకుండా మ్యాట్ల చుట్టూ బార్కెట్లతో కట్టుదిట్టమైన భారీ భద్రత ఏర్పాటు చేశారు. అయితే నిజామాబాద్ జిల్లా నుంచి ధర్మారం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఫిజికల్ డైరెక్టర్గా విధులు నిర్వర్తిస్తున్న నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు టీ. విద్యాసాగర్ రెడ్డి తోపాటు వివిధ ప్రభుత్వ పాఠశాలలలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్, శ్యామ్, రాజేశ్వర్, లక్ష్మణ్, సురేందర్, నరేంద్ర చారి, గంగాధర్, శ్రీధర్, వెంకటేశ్వరరావు, చంద్రయ్య, సాయిలు వీరితోపాటు వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న మొత్తం 30 మంది ఉపాధ్యాయులు ఈ ఐదు రోజుల పాటు జరిగే జాతీయస్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో విధులు నిర్వర్తించ్చనున్నారు.

## ఇతరులకు సేవ చేయడంలో ఉన్న ఆనందం ఇంకొకటి లేదు



**తల్లిదండ్రులు తమ పిల్లలకు సేవా భావాన్ని అలవర్చాలి**

**వీటిని శుభకార్యాల సందర్భాల్లో చేపట్టాలి**

**లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జీవితంలో ఇతరులకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరొకటి లేదని లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబూరావు అన్నారు.ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ సమయపాలన అలవర్చుకోవాలని ఉద్బోదించారు. లయన్స్ వైటల్ క్రియేటివిటి రీజియన్ మీట్ కార్యక్రమం ఆదివారం డిచ్‌పల్లి మండలం బర్దిపూర్ శివారులోని అమృతా గార్డెన్స్ లో ఆదివారం అట్టహాసంగా జరిగింది. నిజామాబాదు, నిర్మల్ జిల్లాలకు చెందిన లయన్స్ క్లబ్ లు చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ సందర్భంగా లయన్స్ రీజియన్ చైర్మెన్ శంకర్ పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబూరావు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ సేవాకార్యక్రమాలతో ఆత్మసంతృప్తి కలుగుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా లయన్స్ క్లబ్ లు నిస్వార్ధంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు..కోవిడ్ సమయంలో లయన్స్ క్లబ్ లు నిరుపమాన సేవలందించాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సేవాభావాన్ని అలవర్చాలన్నారు. పిల్లల బర్త్ డే రోజు వారి చేత సేవా కార్యక్రమాలు చేయించాలని ఉద్బోదించారు. పిల్లలు మత్తుపదార్థాల వైపు వెళ్ళకుండా దృష్టి పెట్టాలని వారిలో దేశభక్తి భావాలు పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ రీజియన్ చైర్మెన్ మేడికొండ శంకర్, రీజియన్ కార్యదర్శి ద్వారకాదాస్ అగర్వాల్,జిల్లా గవర్నర్ పి. లక్ష్మి, ఉప గవర్నర్లు నగేష్ పంపటి, అమర్నాథ్ రావ్,పూర్వ గవర్నర్లు బివి బన్సల్, పెంటయ్య, గంప రమేష్, బసవేశ్వరరావు, వీరేశం,గందాని శ్రీనివాస్, డాక్టర్ జనార్దన్‌రెడ్డి,జీఆర్ సూర్యరాజ్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రావు, కోశాధికారి కొడాలి కిషోర్,ప్రోగ్రామ్ చైర్మెన్ డి. నర్సింహ రాజు, కార్యదర్శి వేములపాటి రవీందర్, కోశాధికారి ధర్మరాజు, లయన్స్ ప్రతినిధులు పి.లక్ష్మి నారాయణ, డి.యాదగిరి,కరిపె రవీందర్, చింతల గంగాదాస్, అవన్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (08-01-24)fF_times of varha main (13-2).qxd 1/8/2024 6:34 AM Page 3



# చెట్లవేలంలో నిబంధనలకు నీళ్లొదిలిన అధికారులు..

**40రోజులకు కళ్లు తెరిచిన ఇరిగేషన్ అధికారులు....**

**అధికారులు, కలప వ్యాపారాలతో కుమ్మక్కు?**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో అలీసాగర్ ఉద్యానవనంలో గత నెల28వ తేదీన వేచిన ఈదురు గాలులు వర్షాలకు అనేక చెట్లు విరిగిపడ్డాయి. విరిగిన చెట్లతో అలీసాగర్ ఉద్యానవనం అంతా చిందరవందరగా తయారైంది . దీంతో పర్యాటకులకు ఉద్యానవనంలో తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, అలీసాగర్ ఉద్యానవన నిర్వాహకులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఇరిగేషన్ శాఖ అధికారులకు అటవీశాఖ అధికారులకు విన్నవించారు. దీంతో అటవీ శాఖ ఇరిగేషన్ శాఖ అధికారులు ఉద్యానవనంలో విరిగిన చెట్లను తొలగించడానికి శనివారం ఉద్యానవనంలో వేలంపాట నిర్వహించారు. ఈవేలం పాటలో పలువురు వ్యక్తులు పాల్గొని విరిగిన చెట్లను తొలగించి వాటి కలపను తీసుకువెళ్లడానికి వేలం పాటలో పాల్గొన్నారు. వీరంతా స్థానికంగా కలప వ్యాపారం చేసే ఓ వ్యక్తికి చెందిన ఏజెంట్లు.ఈవేలం పాటలో 91వేల రూపాయలకు విరిగిన చెట్లను తొలగించి కలపని తీసుకు వెళ్లడానికి ఈవ్యాపారి వేలం పాటపాడారు.ఇరిగేషన్ శాఖ డిఈ లౌక్యనాయక్ ఆధ్వర్యంలో ఈవేలం పాట నిర్వహించారు.

**నిబంధనలకు విరుద్ధంగా...**

అలీసాగర్ ఉద్యానవనంలో విరిగిపడ్డ చెట్లను తొలగించడానికి ఇరిగేషన్ శాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వేలంపాట నిర్వహించినట్లు ఆరోపణల వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి వేలంపాట నిర్వహించే ముందు నిబంధనల ప్రకారం వేలంపాట నిర్వహిస్తున్నట్టు పత్రికల్లో ప్రకటన ఇవ్వాలి. వేలంపాట నిర్వహించే తేదీని,సమయాన్ని రెండురోజుల ముందుగానే ప్రకటించాలి. కానీ ఇలాంటివి ఏమి చేయకుండానే ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు కలప వ్యాపారం చేసే కొంతమంది స్థానికులను పిలిపించి వారితో కుమ్మక్కై వారిసమక్షంలో తక్కువ ధరకు వేలం పాట నిర్వహించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మూడు లక్షలకు పైగా విలువైన చెట్ల దుంగలను కేవలం 91వేల రూపాయలకు కట్ట బెట్టినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈవిషయమై డీఈ లౌక్య నాయక్ ను వివరణ కోరగా అలీసాగర్ ఉద్యానవనంలో విరిగిన చెట్ల కలపను తొలగించి తీసుకువెళ్లడానికి ఎలాంటి పత్రికా ప్రకటన చేయలేదని,ఠాణాకలాన్ గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులో మాత్రం ఈవేలంపాటకు సంబంధించిన విషయాన్ని



నోటీసు బోర్డులో పెట్టామని ఆయన తెలిపారు.ఈవేలం పాటల ఇరిగేషన్ శాఖ ఈ మహమ్మద్ జానీ, డిఈ శ్రీనివాస్, ఏఈలు రాజ్యలక్ష్మి, శ్రీనివాస్, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన ట్రస్ట్ కోసం విరాళాలు అందజేసిన దంపతులు



టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

బాన్సువాడలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో నూతనంగా ప్రారంభిస్తున్న నిత్య అన్నదాన ట్రస్ట్ కోసం అయ్యప్ప స్వామి దీక్ష వ్యవ స్థాపక గురుస్వామి బెజుగాం శంకర్ గురు స్వామి ఆధ్వ ర్యంలో ఆదివారం విరాళాలుసేకరించారు.హైదరాబాద్ కు చెందిన కాశ బోయిన నరేష్ స్వామి 51 వేల ఒక వంద 16 రూపాయలు విరాళంగా అందించి శాశ్వత దాతగా నిలిచారు.మైదం గోరఖ్నాథ్ స్వామి,కొండ హనుమంత్ స్వామి,బీర్కూరు సాయిలుకత్తి స్వాములు ముగ్గురు ఒక్కొక్కరు 11,116 రూపాయలు అందించి శాశ్వత అన్నదాతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప నిత్య అన్నదాన ట్రస్ట్ అధ్య క్షుడు కాసోజి నరసన్న చారి గురుస్వామి,కార్యదర్శి మామిళ్ల రాజు గురుస్వామి,కోశాధి కారిర్యాల విట్టల్ రెడ్డి గురుస్వామి, తోపాటు నిత్య అన్నదాన ట్రస్ట్ ప్రతినిధులు,అయ్యప్ప స్వాములు,తదితరులు, పాల్గొన్నారు.

## భూమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



టైమ్స్ ఆఫ్ వార్త బిచ్కుంద.

బిచ్కుంద మండల కేంద్రంలో" భూమి ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ" ఆధ్వర్యంలో సేవ్ వాటర్, సేవ్ పీపుల్, నినాదంతో పనిచేస్తుంది. సంక్రాంతి పండగని పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు.గెలుపొందిన వారికి బహుమతులని అందజేశారు.మొదటి బహుమతి సంతోషి, రెండవ బహుమతి వైష్ణవి,మూడవ బహుమతి హారిక,ప్రత్యేక బహుమతిగా సునీత గెలుపొందారు.గిరిజా మాతాజీ,స్వరూపా కులకర్ణి,లావణ్య న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జున అప్ప,కొలావార్ కుమార్ సెట్, డాక్టర్ విక్రమ్, భూమి ఫౌండేషన్ అధ్యక్షులు ఉండే బసవరాజ్, సభ్యులు పాల్గొన్నారు.

## టెట్ అర్హతతో సంబంధం లేకుండా పదోన్నతులు చేపట్టాలి

**డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాంతన్ డిమాండ్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం

ఉపాధ్యాయుల పదోన్నతులకు టెట్ పాసై ఉండాలనే నిబంధన తొలగించి వెంటనే పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. శంతన్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కమిటీని ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సీఈఆర్టీలో డిప్యూటేషన్ పై ఉన్న ఉపాధ్యాయులందరినీ పాఠశాలలకు రిలీవ్ చేయాలని, గత ప్రభుత్వ హయంలో అనేకమంది ఉపాధ్యాయులు డిప్యూటేషన్ల పేరుతో ఇతర జిల్లాలలో పనిచేస్తున్న వారిని కూడా రిలీవ్ చేయాలని, దీర్ఘకాలంగా ఉపాధ్యాయ నియామకాలు లేక ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమైందని తక్షణమే మెగా డీఎస్సీ ప్రకటించి ఉపాధ్యాయ నియమాకాలు చేపట్టాలని, నూతన జాతీయ విద్యా విధానంలో మార్పులు చేసి అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు యం. బాలయ్య మాట్లాడుతూ జీఓ 317 వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు సొంత జిల్లాలకు బదిలీ కావడానికి అవకాశం కల్పించాలని, ట్రెజరీలలో ఆమోదం పొంది ప్రభుత్వ వద్ద ఉన్న పెండింగ్ బిల్లుల చెల్లింపు తక్షణమే చేపట్టాలని, సిపిఎస్ రద్దుకు చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి విద్యారంగ సమస్యలపై చర్చించి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రాజన్నతో పాటు జిల్లా కమిటీ సభ్యులు బి. రాందాస్, పి. దాసు, గంగారం, రాజేష్, బాలరాజు, ఒమాజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం లో యువకుడు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త నర్సాపూర్ - మెదక్



మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రాయిలపూర్ వద్ద జరిగిన రోడ్ ప్రమాదంలో తండాకు చెందిన హలావత్ ధన్సింగ్ 24 నర్సాపూర్ వైపు నుండి రాయిలాపూర్ ద్విచక్ర వాహనంపై ఆదివారం తెల్ల వారుజామున బైక్ పై వెళుతుండగా మార్గమధ్యంలో అడవిపంది అడ్డు రావడంతో దానిని డీ కొట్టి క్రింద పడిపోవడంతో తీవ్ర గాయాలై అక్కడి అక్కడనే మృతీ చెందాడని తెలిసింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేస్తున్నారు.

## బ్రహ్మాజీ వాడిలో భారత్ వికసిత్ సంకల్ప యాత్ర



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

అభివృద్ధి చెందిన భారత సంకల్ప యాత్ర లో భాగంగా తాడ్వాయి మండలంలోని బ్రహ్మాజివాడి గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఏటీఎం ఏ అధికారి, ఏ. టి .యం. మరియు ఫాక్టో కంపనీ అధికారి హర్షవర్ధన్ వ్యవసాయరంగంలో వచ్చిన ఆధునిక పద్ధతులను వినియ్యోగించుకోవాలని రైతులకు సూచించారు .ఇందులో భాగంగా డ్రోన్ ద్వారా మందుల పిచికారి చేసే విధానం ప్రదర్శన ద్వారా రైతులకు నానో యూరియా వాడకం పై వివరించారు, కార్యక్రమంలో తాడ్వాయి ఆంధ్ర బ్యాంకు మేనేజర్ బయలపూడి గౌరీ నాయుడు, రైతు రవీందర్,మరియు గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు

## బాన్సువాడ లో ఉచితంగా భగవద్గీత పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలో ఆదివారం ఉచితంగా భగవద్గీతల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పవిత్ర అరవింద్ కుమార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మద్నూర్ మండలం ఎక్లారా గ్రామం నుంచి వచ్చిన భక్తులకు భగవద్గీత యధాతతం అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కన్వీనర్ అరవింద్ మాట్లాడుతూ ఆసక్తి శ్రద్ధ ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా భగవద్గీత అందిస్తామని, గ్రామాలలోకి వెళ్లి ప్రచారం చేసి ఇంటింటికి భగవద్గీత చేరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిరాణా వ్యాపారవేత్త ఈశ్వరయ్య సెట్, మల్లికార్జున్ గురుస్వామి ఉన్నారు.

## అంతర్ రాష్ట్ర మట్కా నిర్వాహకుడిని అరెస్ట్

**నిజామాబాద్ కమీషనరేట్ టాస్క్ ఫోర్స్ పోలీసులకు రికార్డులు**

**వివరాలు వెల్లడించిన ఏసిపి కిరణ్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

గత ఐదు సంవత్సరాలుగా తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాలలో పెద్ద ఎత్తున మట్కా నిర్వహిస్తున్న మొహమ్మద్ జమీర్ అనే నిందితుడిని నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. సదరు నిందితుడు గత ఐదు సంవత్సరాలుగా తన బుక్కిల ద్వారా అనేకమంది అమాయక ప్రజలని మట్కా వ్యాపారంలోకి లాగి వారికి డబ్బు ఆశ చూపి వారిని కోట్ల రూపాయలలో మోసం చేసినట్టుగా పోలీసుల విచారణలో తేలింది.నిందితుడు మహారాష్ట్రలోని నాందేడ్, ధర్మాబాద్, బిలోలి, వర్ధ, అకోలా,అమరావతి ఇంకా అనేక ప్రాంతాలలో మట్కా నిర్వాహకులతో తనకున్న సంబంధాల ద్వారా మట్కాలో ప్రతిరోజు విజేతలుగా రాబోయే నెంబర్లను తీసుకొని వాటిపై తన ఏజెంట్స్,బుకీల ద్వారా భారీ ఎత్తున బెట్టింగ్ చేసి కోట్ల రూపాయల లావాదేవీలు జరిపినట్టుగా పోలీసు విచారణలో తేలిందని నిజామాబాద్ టౌన్ ఏసిపి ఎన్ కిరణ్ కుమార్ వివరాలు వెల్లడించారు.నిందితుడు జమీర్ ముఖ్య అనుచరుల గురించి పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నామన్నారు. అదేవిధంగా నిందితుడు జమీర్ కూడబెట్టిన ఆస్తులపై కూడా లోతైన విచారణ జరుపుతున్నామన్నారు.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ప్రజలు మట్కా ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని,అదే విధంగా మట్కా ఆడినా,నిర్వహించినా,బుకీలుగా వ్యవహరించినా చట్టరిత్యా తీవ్రమైన చర్యలు ఉంటాయని మట్కా ఆటకు ఇక్కడ స్థానం లేదని హెచ్చరించారు. నిందితుడు జమీర్ ను అరెస్టు చేసి నిజామాబాదులో భారీ ఎత్తున జరిగే మట్కా వ్యాపారానికి అడ్డుకట్ట వేసిన అధికారులు టాస్క్ ఫోర్స్ ఏసిపి రాజశేఖర్ రాజు,నిజామాబాద్ ఏసిపి కిరణ్ కుమార్,టాస్క్ ఫోర్స్ సిఐలు అజయ్ బాబు, అంజయ్య, నార్త్ రూరల్ సీఐ సతీష్,ఐదవ పట్టణ ఎస్సై అప్పారావు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది రాములు, అనిల్,సుధాకర్, లక్ష్మన్న, రామచందర్, అజమ్ లను ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ నిజామాబాద్ అభినందిస్తూ వీరికి రివార్డులు ప్రకటించడం జరుగుతుందని అన్నారు.

## దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ వేగవంతంగా జరగాలి


మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



దర ఖాస్తుల కంప్యూట రీకరణ వేగ వంతంగా చేప ట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదే శించారు. ఆది వారం ఐ.డి.ఓ.సి.లోని సమావేశ మంది రంలో ప్రజా పాలన కార్య క్రమంలో అభయ హస్తం క్రింద అమలు చేయ బోతున్న పథకాల మంజూరికై ప్రజలు సమ ర్పించిన దర ఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ ప్రగ తిని అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశగించిన గడువు లోగా దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రణా ళిక బద్ధంగా చేపట్టా లన్నారు. అవసర మైతే అదనంగా కంప్యూటర్ ఆపరేటర్లను నియ మించు కోవాలన్నారు.దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ పూర్తి అయినచోట సిబ్బందిని దరఖాస్తులు ఎక్కువగా ఉన్నచోట ఏర్పాటుచేసి నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయా లన్నారు.ఆక స్మికంగా పర్యవేక్షణ చేప డతామన్నారు. అధికారులు, సిబ్బంది అందు బాటులో ఉండి దర ఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ వేగవంతంగా చేపట్టేలా పని చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తహసీల్దార్ లు,ఎంపీడీఓ లు,మున్సిపల్ కమీషనర్ లు పాల్గొన్నారు.

## కలకలం లేపుతున్న ఏడుపాయల చెక్ డ్యామ్ వద్ద మృతదేహం

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్



మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల చెక్ డ్యాంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్టు పాపన్నపేట ఎస్ ఐ మహిపాల్ రెడ్డి తెలిపారు. అతని వయసు సుమారు 35, 40 మధ్య వుంటుందని అంచనా వేశారు. సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహన్ని బయటకు తీసి పరిశీలించగా, ఎటువంటి ఆధారాలు లభించలేదని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## 27 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై పూర్వ విద్యార్థుల కలయిక

**విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఘన సన్మానం**

**గత స్మృతులను నెమరు వేసుకుంటూ ఆనందంగా**

**గడిపిన చిన్ననాటి స్నేహితులు**

**రావినూతల్లో ఘనంగా పూర్వ విద్యార్థుల కలయిక**



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

పదవ తరగతి పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో కొమ్మినేని నరసయ్య పార్వతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యా సంవత్సరంలో 1995-1996 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానపాధ్యాయులు దామాల పుల్లయ్య అధ్యక్షత వహించగా, ముఖ్యతిథిగా తాసిల్దార్ అనిశెట్టి పున్నమి చందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని కుటుంబాల పరిస్థితిలను యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు.ఈ పాఠశాలలు విద్యను అభ్యసించిన రోజులలో గత స్మృతులను నెమరు వేసుకున్నారూ. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. ఈ పూర్వ విద్యార్థులు అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులతో ఎవరైనా సతమత మవుతున్న అందరూ కలిసికట్టుగా వారికి ఆర్థిక సాయం అందిస్తామని అలానే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం తమ గురువులైన మల్లికార్జునరావు, జనార్ధన్ రావు, హనుమంతరావు, పీఈటి వీరభద్రం,రాంబాబు, వెంకటేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, సీఎంఓ రాజశేఖర్‌లకు సాలువాలు కప్పి సన్మానించి మెమొటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంక టేశ్వర్లు, కూరపాటి సురేష్, గమిడి కొండలు, షేక్ నాగుల్ మీరా,టి రమేష్, బి రమేష్, ఈ రమేష్, భాస్కర్, వి రామకృష్ణ, అప్పారావు, రాము,మల్సూర్, వై వెంకటేశ్వర్లు,కే సురేష్, వాసు,వీర రాఘవయ్య, ఆదిలక్ష్మి, పుష్పలత, రమాదేవి, అరుణ, జహారా బేగం, బేగం, ఎస్కే గౌస్య, తిరుపతమ్మ, కనకదుర్గ, శ్రీలక్ష్మి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 08-01-2024



# కేంద్ర పథకాలు వంద శాతం వినియోగించుకోవాలి

## ఎం.పీ ధర్మపురి అరవింద్

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వంద శాతం లబ్ధిదారులు వినియోగిం చుకోవాలని ఎం.పీ ధర్మపురి అరవింద్ సూచించారు. ఈ పథకా లను పట్టణ, గ్రామ గ్రామాన వికసిత్ భారత్ సంకల్పయాత్ర ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ బృహత్తర కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఆదివారం దేశ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని స్థానిక ఎల్లమ్మ గుట్టలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్ర మానికి ఎం.పీ ధర్మపురి అరవిం ద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వంద శాతం లబ్ధి దారులకు అందించాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 2047 నాటికి దేశాన్ని వికసిత్ భారత్ గా అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరం పనిచే ద్దామని, అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సూచించారు. పుట్టిన బిడ్డ నుంచి గర్భవతులు బాలింతలకు పోషణ అభియాన్, వ్యవసాయపరంగా నూతన టెక్నాలజీని ఉపయోగిస్తూ డ్రోన్ ఉపయోగించి అధిక దిగుబడులను పొందేందుకు అవకాశం ఉండేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. అదేవిధంగా సర్వే కార్యక్రమాల్లో ఆధునిక టెక్నాలజీ ఐటి పరంగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ యూపీఐల ద్వారా నేరుగా అర్హులైన లబ్ధిని అందించడం జరుగుతోందని పేర్కొన్నారు.




పి.ఎం జీవన్ భీమ పథకంలో సంవత్సరానికి కేవలం 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాద బీమా అందుతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు తెలియని వారికి వాటిని వినియోగించుకో కుండా మిగిలి పోయిన వారికి పథకాలు అందించడానికి ఓ పండుగలా వికసికత్ భారత సంకల్ప యాత్రను నిర్వహించడం జరుగుతుందని తెలియ జేశారు. ప్రభుత్వ పథకాలైన పి.ఎం.జె.ఏ.వై ప్రధానమంత్రి కిసాన్ సన్మా నన్,ఉజ్వల,జన్ధన్ యోజన తదితర కేంద్ర పథకాలను ప్రజ లందరూ సద్వి నియోగ పరచు కోవాలని కోరారు.ఈ కార్య క్రమంలో బిజెపి మున్సి పల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి,ఎల్లమ్మ గుట్ట కార్పొ రేటర్ న్యాలం రాజు,ఆకుల లత హేమెంధర్,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు జారీచేసిన జీవో నెం. 59 క్రింద నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి నిర్మాణాలు లేకున్నా దరఖాస్తు చేసి అక్రమంగా క్రమబద్ధీకరణ కోసం ప్రయత్నం చేసిన స్థలాలు గుర్తించి రక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ పరిధిలో ఖానాపురం సర్వే నెం. 272 లో 300 గజాల ప్లాట్, ఖానాపురం డొంకలో 200 గజాల రెండు ప్లాట్లు, 150 గజాల ఒక ప్లాట్, వెలుగుమట్ల సర్వే నెం. 412లో 300 గజాల ప్లాట్ స్థలాలలో ఎలాంటి నిర్మాణాలు లేకున్నా పలువురు జీవో 59 క్రింద దరఖాస్తు చేశారన్నారు. అలాంటి దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందన్నారు. సుమారు రూ. 4.35 కోట్ల విలువైన పై స్థలాలను రెవెన్యూ, మునిసిపల్ అధికారులు స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా సిసి కెమెరా లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, మునిసిపల్ సిబ్బంది నిఘా పెట్టి, ఎలాంటి ఆక్రమణలు జరగకుండా, నిర్మాణాలు చేపట్టకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## జహీరాబాద్ లోక్ సభ ఎన్నికల సన్నాక సమావేశంలో పాల్గొన్న

## బాన్సువాడ బారాస ముఖ్య నాయకులు, కార్యకర్తలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ భవన్ లో ఆదివారం నిర్వహించిన జహీరాబాద్ లోక్ సభ ఎన్నికల సన్నాహక సమావేశంలో బాన్సువాడ నియోజకవర్గం నుండి ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా బారాస కార్యనిర్వాక రాష్ట్ర అధ్యక్షుడు కేటీఆర్ మాట్లాడుతూ విభేదాలు పక్కన పెట్టి అందరూ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి రాబోయే లోకసభ ఎన్నికల్లో బారాస పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు, కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో



బారస సీనియర్ నాయకులు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి,బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్,వైస్ చైర్మన్ షేక్ జుబేర్ తో పాటు బారాస మండల అధ్యక్షుడు బానోత్ మోహన్ నాయక్, కార్య దర్శి రాజేశ్వర్గౌడ్, బాన్సు వాడ పట్టణ బారసా అధ్యక్షుడు పాత బాల కృష్ణ గుప్తా, కార్య దర్శి గదుమల లింగ మేశ్వర్ ముదిరాజ్ తో పాటు నాయకులు వహాబ్, తదితరులు, పాల్గొన్నారు.

## ఐదు గ్యారెంటీ ల కోసం అప్లై చేసుకున్న వారికి పోలీసుల హెచ్చరిక



టైమ్స్ ఆఫ్ వార్త ౹- బాన్సువాడ:

బాన్సువాడ ప్రజా పాలనలో ఐదు గ్యారంటీ పథకాల కోసం అప్లై చేసుకున్న వారికి లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాలు రెచ్చిపోతున్నారు.లబ్ధిదారులకు ఫోన్ చేసి మీకు ఇల్లు,రేషన్ కార్డు మంజూరు అయింది. ఓటిపి చెప్పండి అని అడుగుతున్నారు.దీనిపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరికి ఓటేపి చెప్పకూడదని బాన్సువాడ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఐదు గ్యారంటీ పథకాల కోసం అప్లై చేసుకుని లబ్ధిదారులు జాగ్రత్తగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందని వారు పేర్కొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి వారే కారణం

### బిఆర్ఎస్ పార్టీలో ప్రక్షలన జరగాలి... పోచారం సంచలన వ్యాఖ్యలు....



టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

బిఆర్ఎస్ పార్టీ నీ ప్రక్షాళన చేయాలని.గ్రూప్ తగాదాలకు ఇక స్వస్తి పలకాలని మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.ఆదివారం తెలంగాణ భవన్లో నిజా మాబాద్ పార్ల మెంట్ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోచారం మాట్లా డుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తన శక్తితో గెలవలేదని.మన బలహీనతలే కాంగ్రెస్ పార్టీ విజ యానికి కారణ మయ్యాయని అన్నారు.బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ కొందరు సొంత పార్టీ అభ్యర్థులనే ఓడించారని సంచలన వ్యాఖ్యలు చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి కార్యకర్తలు తప్పు కాదని. నాయకులుగా మనమే బాధ్యత వహించాలని సూచించారు.కాంగ్రెస్ లో ఎవరు సమర్థులు ఉన్నారని ప్రజల వాళ్లకు ఓట్లు వేశారని ప్రశ్నించారు.సంఖ్యా పరంగా కాంగ్రెస్ గెలవచ్చు కానీ నైతి కంగా బిఆర్ఎస్ గెలి చిందన్నారు.కెసిఆర్ మరోసారి తెలంగాణ సీఎం కానందుకు రాష్ట్ర ప్రజలు బాధ పడు తున్నారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ కున్న కేడర్ మరే పార్టీకి లేదని,కష్టపడి పని చేస్తే రానున్న పార్ల మెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్కు 16 ఎంపీ సీట్లు రావడం కష్టమేమి కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## పాలేరు రిజర్వాయర్ నుంచి నీటి విడుదలపై సమీక్షా



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

సచివాలయం లోని ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్యాలయం లో పాలేరు రిజర్వాయర్ నుంచి నీటి విడుదలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లతో పాటు అధికారులు పాల్గొన్నారు.

## తన కుమారుని నిశ్చితార్థానికి

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దంపతుల్ని

### ఆశీర్వదించాలని ఆహ్వాన పత్రిక అందజేస్తున్న వైఎస్ షర్మిల



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసిన వైఎస్ షర్మిల. హైదరాబాద్ లో ని పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాధురీ లను ఇంటికి వెళ్ళి తన కుమారుని నిశ్చితార్థం, వివాహానికి కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వాన పత్రిక అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వైఎస్ షర్మిల.

## సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

మానవసేవే మాధవ సేవ,ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే తాను నమ్మిన సిద్ధాంతాలకై మా ఊరు సేవా సంఘం ఏర్పాటు చేసి,సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పట్టణ మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు తెలిపారు. పట్టణ మున్సిపాలిటీ పరిధిలోనే ఊరు మందమర్రి గ్రామంలో మా ఊరు సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం,అధ్యక్షుడు పెద్ది రాజు ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు దుప్పట్లు,నిత్యవసర సరుకులు పంపిణీ చేయగా,ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై,సుమారు 25మంది నిరుపేదలకు చలి తీవ్రత దృష్ట్యా దుప్పట్లు, నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా ఇబ్రహీం,రాజన్న లు మాట్లాడుతూ, ప్రతి నెల మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలకు సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన పట్టణంలోని పాత బస్టాండ్ కు చెందిన ఎండీ అఫ్జల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎవరైనా సరే దాతలు ముందుకు వచ్చి, సంఘం ఆధ్వర్యంలో పేదవారికి సహాయం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘం నేత,కవి,రచయిత శ్రీమన్నారాయణ,కలకుంట్ల జగన్ మోహన్ రావు,సంఘం సభ్యులు పెద్ది లక్ష్మణ్,ఎండీ ముజాహిద్,పాలమాకుల భీంసేన్, పల్లె మహేందర్,దేవేందర్,మేసినేని మల్లేష్,పెద్ది భార్గవ్,రేగుల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంగల్పాహాడ్ లో మనస్తాపంతో మహిళ ఆత్మహత్య



టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

ఎడపల్లి మండలం మంగల్పాహాడ్ గ్రామ శివారులోని చెరువులో దూకి మనస్తాపంతో ఓమహిళ ఆదివారం ఆత్మహత్య చేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి... ఎడపల్లి మండలంలోని మంగల్పాహాడ్ గ్రామానికి చెందిన మాదరి నర్సవ్వ (47)అనే మహిళ గత మూడు సంవత్సరాల క్రితం భర్త ఇంట్లో నుంచి ఎక్కడికో వెళ్లిపోయాడని,అలాగే గత సంవత్సరం క్రితం తన కొడుకు దుబాయ్ వెళ్లడంతో అప్పటి నుండి మనస్తాపం చెందిందని, గ్రామశివారులోని చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది.ఈమేరకు కుటుంబ సభ్యులకు సమాచారం తెలియజేయగా సంఘటన స్థలానికి కుటుంబ సభ్యులు చేరుకుని మాదరి నర్సవ్వగా నిర్ధారించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కూతురు బోయి సునీత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:



పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నూతన కమిటీని ఆదివారం విశ్వబ్రాహ్మణ కుల బాంధవులు, కమిటీ సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ నూతన అధ్యక్షునిగా ఆకునూరి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా రేవెల్లి రాజయ్య, కోశాధికారిగా పూసాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ముత్తోజు రాజు, ఎర్రోజు శ్రీనివాస్, వలబోజు రాజకిషోర్, కార్యదర్శులుగా పూసాల రాజేందర్, బోగోజు రవీంద్ర చారి, కట్కోజుల నరసింహ చారి, నర్సింగోజు చంద్రమౌళి లు ఎన్నుకోబడ్డారు. అదేవిధంగా స్టీరింగ్ కమిటీ, యూత్ కమిటీ సభ్యులు సైతం ఎన్నుకున్నారు. అనంతరం నూతన ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను విశ్వబ్రాహ్మణ కుల బాంధవులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కుల బాంధవులు నూతి తిరుపతి, పెద్దపల్లి సత్యనారాయణ, కటుకోజ్వల వేణు, కస్తూరి నరసింహ చారి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ పరిధిలోని వాంబే కాలనీకి చెందిన అశోక్ (82) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, డివిజి ట్రస్ట్ ద్వారా రూ.5000ల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వాసుదేవరావు, శ్రీలత తదితరులు ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
08-01-2024
5

# వందల ఎకరాల భూమి ఎక్కడిది..?

**డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పై తీవ్ర విమర్శలు చేసిన చిన్న గూడూరు మండల బీఆర్ఎస్ జడ్పీటీసీ**

**బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన జడ్పీటీసీ మూల సునీతా మురళీధర్ రెడ్డి**

**తనతో నియోజక వర్గంలోని నాయకులు బయటకు వస్తున్నారని వెల్లడి**





టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

స్థానిక చిన్న గూడూరు మండల కేంద్రంలో బీఆర్ ఎస్ పార్టీలో అసమ్మతి రాగం మొదలైంది.మండల జడ్పీటీసీ మూల సునీతా మురళీధర్ రెడ్డి పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ కారణంగానే తాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ మూల సునీతా మురళీధర్ రెడ్డి వారి సొంత నివాసంలో కార్యకర్తలతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీ గ్రామంలోని పంచాయితీ సెక్రటరీ దగ్గర నుంచి నీ అసిస్టెంట్ వరకు అందరూ ఇసుక రవాణా చేసున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ ఇసుక రవాణా నాకు లేదని నేను నిజాయితిగా పార్టీ కోసం పని చేశానన్నారు. అయినా మాజీ ఎమ్మెల్యే రెడ్యా వల్ల ఎందరో పార్టీని నమ్ముకున్న నిజమైన కార్యకర్తలు రోడ్డున పడ్డారని వివరించారు. రెడ్యా నాయక్ అడుగు మోసపురుతమైనదేనని అన్నారు. పేదల పక్షాన ఏనాడైనా మాట్లాడారా...మీరు అని మాజీ ఎమ్మెల్యే ని వారు ప్రశ్నించారు.నీ బిడ్డే కదా జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఏనాడైనా కార్యకర్తలకు ధైర్యం చెప్పావా అని సూటిగా అడిగారు.చిన్న గూడూరు లో డబుల్ బెడ్ రూమ్ ల విషయంలో మీ పాత్ర ఏమిటో అందరికి తెలుసు మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్..! మా బతుకుల గురించి మీరా మాట్లాడేది, నీ చుట్టూ దొంగలను పెంచి పోషించావు వారినే నువ్వు నమ్మావు ఇది నా ఆవేదన మాత్రమే కాదు ప్రతి కార్యకర్త ఆవేదన రైతులను గోస పెట్టుకున్నావు ఆ ఉసురు తగులుతుంది తప్పకుండా.. ఒకరు రైస్ మిల్లు నుంచి మరొకరు ఇంటి నుంచి మరొకరు ఇంకెక్కడి నుంచో మాపై పెత్తనం చేశారు మీ కుటుంభం మొత్తం. అక్రమ ఇసుక రవాణా మీరు మీ అనుచరులు చేయాలి కానీ పేదవాడు ఒక్క త్రిప్పు తీసుకెళ్తే మీరు మీ అక్రమ వ్యాపార అనుచర వర్గం చేసిన అరాచకాలు జనాలు మర్చి పోలేదు అందరికి నమస్కరిస్తున్నా నాతో ఇన్ని రోజులు నడిచిన ప్రతీ కార్యకర్తకు నమస్కరిస్తున్నా అంటూ తన ఆవేదనను వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో గుండంరాజుపల్లి సర్పంచ్ సలిమా గంగన్న, నాయకులు చెక్కల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క కొడుకు ఉన్న తల్లి గాజులు వేయించుకోకుంటే కీడు

**హయత్ నగర్‌లో వ్యాపిస్తున్న వింత ప్రచారం**

టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:



ఒక్క కొడుకు కలిగిన తల్లి గాజులు వేయించుకోకుంటే కీడు జరుగుతుందంటూ హయత్ నగర్‌లో వింత ప్రచారం గత కొంతకాలంగా ఊపందుకుంటుంది.ఆ నోట ఈ నోట ఈ విషయం తెలుసుకున్న ఒక్క కొడుకు కలిగిన తల్లులు సెంటిమెంట్ గా భావించి ఆందోళన చెందుతున్నారు. గత పది పదిహేను రోజులుగా హయత్ నగర్ లో ఒక పుకారు విస్తృతంగా చక్కర్లు కొడుతుంది. ఒక్క కొడుకు ఉన్న తల్లి ఇద్దరు కొడుకులు కలిగిన ఐదుగురు తల్లుల వద్ద వారు ఇచ్చినన్ని డబ్బులు సేకరించి ఆ డబ్బులతో గాజులు వేయించుకోవాలని లేని పక్షంలో వారి కుటుంబానికి కీడు జరుగుతుందంటూ హయత్ నగర్ లో జోరుగా ప్రచారం జరుగుతుండడంతో కొందరు మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తోటి మహిళ వద్దకు వెళ్లి తమకు డబ్బులు ఇవ్వాలని అడగడానికి మనసు అంగీకరించక ఒకవేళ అడగకపోతే తమ కుటుంబానికి ఏదైనా కీడు జరుగుతుందేమోనని అనుమానంతో లోలోపల ఆందోళన చెందుతున్నారు. మరి కొంతమంది మహిళలు ఇదంతా వట్టి పుకారు మాత్రమేనని కావాలని కొందరు ఇలా దుష్ప్రచారం చేస్తున్నారని ఇవన్నీ మూఢనమ్మకాలే అంటూ కొట్టి పారేస్తున్నారు.

## ఐఎన్టియుసిలో చేరిన బిఎంఎస్ ఏరియా కార్యదర్శి ప్రదీప్

టైమ్స్ ఆఫ్ వార్త – మందమర్రి



బిఎంఎస్ ఏరియా కార్యదర్శి జివి ప్రదీప్ ఆదివారం ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య ఆధ్వర్యంలో యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సమక్షంలో ఐఎన్టియుసిలో చేరారు. ఈ సందర్భంగా ప్రదీప్ కు జనక్ ప్రసాద్ యూనియన్ కండువా కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం ప్రదీప్ మాట్లాడుతూ, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ పోరాటాలకు ఆకర్షితులై, కార్మికుల హక్కులు ఐఎన్టియుసి తోనే మాత్రమే సాధ్యమైన నమ్మకంతో యూనియన్ లో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్, ఐఎన్టియుసి ఏరియా కార్యదర్శి దొరిశెట్టి చంద్రశేఖర్, ఐఎన్టీయూసీ నాయకులు తొంగల కుమార్, బాబు, అచ్చ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండగా రవిసింగ్..

**వేద రెడీమిక్స్ లారీ డ్రైవర్ జాఫర్‌కి నెల బకాయి జీతం ఇప్పించి న్యాయం చేసిన బిఆర్ఎస్ కే వి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**

**కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేసిన డ్రైవర్ జాఫర్..**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



బొల్లారం మున్సిపల్ పరిధిలోని బొల్లారం ఇండస్ట్రీ ఏరియా లో "వేద రెడీ మిక్స్" లారీ ఓనర్ రాజు దగ్గర ఎండి.జాఫర్ అనే డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా అతను పని చేయడం జరుగుతుంది...లారీ ఓనర్ రాజు, డ్రైవర్ జాఫర్ కి కొన్ని కారణాలవల్ల ఇద్దరి మధ్య చిన్న చిన్న సంఘటనలు జరగడంతో జాఫర్ రెడీ మిక్స్ లారీ డ్రైవర్ గా మానేయడం జరిగింది...జాఫర్ కు రావలసిన ఒక నెల నవంబర్ వేతనం ఇవ్వాల్సింది ఉండగా లారీ ఓనర్ రాజు, వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి అతని బెదిరించి పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని స్థానికుల ద్వారా తెలుసుకొని బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని కార్యాలయం వద్దకు వెళ్లి జాఫర్ కు జరిగిన అన్యాయం చెప్పుకున్నాడు, ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన వేద రెడీమిక్స్ ఓనర్ రాజు దగ్గరికి వెళ్లి జాఫర్ కు రావలసిన వేత్తనం గురించి మాట్లాడి రూ.30 వేల డ్రైవర్ జాఫర్ కి ఇప్పించడం జరిగింది. కార్మికుడు జాఫర్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్, సుదర్శన్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షునిగా నీలం చిరంజీవి

**మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు : నీలం చిరంజీవి**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్‌పల్లి



జాతీయ మాలమహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షునిగా నీలం చిరంజీవి ఎన్నికయ్యారు. శనివారం నాంపల్లి లో జరిగిన జాతీయ మాలమహానాడు రాష్ట్ర విశ్రుత స్థాయి సమావేశం లో బాలానగర్ కు చెందిన నీలం చిరంజీవి కి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షునిగా నియమిస్తూ జాతీయ అధ్యక్షులు అద్దెంకి దయాకర్ నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ తనపై నమ్మకముంచి ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, మాలమహానాడు ఆశయాలకు అనుగుణంగా, మాలలకు ఎటువంటి సమస్య తలెత్తినా తనవంతు సహకారం అందిస్తూ కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనను ఎన్నుకున్నందుకు మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్ర శేఖర్, రాష్ట్ర కార్యదర్శులు ఉద్దన్నపురం సత్యనారాయణ, రవి కాంత్, కోర్డినేటర్ రేఖ శ్రీరాములు, ఉప అధ్యక్షులు దారా సత్యం, చిప్పల నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు...

## సోమేశ్వర స్వామి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కర్ణాటక మంత్రి బోసు రాజు.






టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి

శ్రీమత్ రంబపురి వీరసింహేశ్వర శ్రీ 1008 జగద్గురు ప్రసన్న రేణుక డా. వీర సోమేశ్వర శివ చారీ మహాస్వామి వారి 68వ జన్మదిన సంద ర్భంగా ఆదివారం కొలనుపాక శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన స్వామి వారి జన్మదిన వేడుకల్లో కర్ణాటక మంత్రి ఎన్ఎస్ బోసురాజు, చరణ్ ప్రకాష్ పాటిల్ తో పాటు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

**తూము శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో**

## అయోధ్య శ్రీ రాముడి పూజిత అక్షతల వితరణ మహోత్సవం..



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ ఇంటింటికి అయోధ్య శ్రీ రాముడి దగ్గరి నుండి వచ్చిన పూజిత అక్షతల వితరణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మూసాపేట్ జనతా నగర్ లోని శ్రీ పాండురంగ స్వామి దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం జనతా నగర్ లో ఊరేగింపు నిర్వహించి అక్షతల వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, లక్ష్మీ నారాయణజీ, యోగేష్ ప్రభు, వినోద్,పాండే,భీమ్లాజీ, బిరాదర్ రాము, జిల్లా అక్షయ్, ఈశ్వర్, ఉదయ్, ప్రశాంత్, సంజయ్, చరణ్, అశోక్,దుర్గ తదితరులు పాల్గొన్నారు...శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే..!! సహస్రనామ తత్తుల్యం రామ నామ వరాననే..!!

## జీవీర్ అధ్యక్షతన కూకట్ పల్లి డివిజన్ బూత్ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్పల్లి 121 డివిజన్ 22బూత్ లకాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం శేరిలింగంపల్లి నియోజక వర్గ ఇంఛార్జి జగదీష్ గౌడ్ ఆదేశాల మేరకు భాగ్యనగర్ కాలనీలోని జీవీర్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు(జీవీర్ ) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ నూతన కార్యవర్గం బూత్ స్థాయి నుండి డివిజన్ అనుబంధ సంఘాల కమిటీ ను ఎన్నుకోవడం కోసం చర్చ జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
08-01-2024


## కొన్నిచోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చితే బాగుండేది

(మొదటి పేజీ తరువాయి)..



తెలంగాణలో కేసీఆర్ పట్ల అభిమానం చెక్కు చెదరలేదని, కాంగ్రెస్‌కు ఓటు వేసిన వారు కూడా కేసీఆర్ సీఎం కానందుకు బాధ పడుతున్నారన్నారని చెప్పారు. గతంలో తెలంగాణ పదాన్ని కాంగ్రెస్ నిషేధించిందని, బీఆర్ఎస్ బలంగా లేకపోతే తెలంగాణ పదాన్ని మాయం చేసేందుకు పార్టీలు సిద్ధంగా ఉన్నాయని, పార్టీలకు ఎత్తు పల్లాలు తప్పవన్నారు. ఒకరికి సాయం అందితే మరొకరు ఈర్ష్య పడేలా సమాజం తయారైందని చెప్పారు. జుక్కల్ నియోజకవర్గం నిజాంసాగర్ మండలంలో అందరికీ దళితబంధు సాయం అందగా, ఇతర వర్గాలు ఓట్లు వేయలేదని, దళితబంధు, బీసీ బంధు, రైతుబంధు వంటి పథకాల ప్రభావం బీఆర్ఎస్‌పై పడిందని చెప్పారు. జుక్కల్‌లో షిండే ఓడిపోతారని తాము భావించలేదన్నారు.

### అధికారం కోల్పోయినా మునుపటి ఉత్సాహమే : హరీశ్‌రావు

పార్టీ తరపున తప్పులు ఉంటే మన్నించాలని, అధికారం కోల్పోయినా బీఆర్ఎస్ కార్యకర్తల్లో మునుపటి ఉత్సాహమే ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఓటమిని దిగమింగుకొని లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలనే పట్టుదలతో ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎంపీల సంఖ్య బలంగా ఉంటేనే లోక్‌సభలో తెలంగాణ గళం వినిపిస్తుందన్నారు. తెలంగాణ పాలిట బీజేపీది మొండిచేయి, కాంగ్రెస్‌ది తొండిచేయి అని, కేంద్రంతో సఖ్యత కోసం ప్రయత్నిస్తే గతంలో బీజేపీతో తాము కుమ్మక్కు అయినట్టు రేవంత్ ఆరోపించారన్నారు. ప్రజాపాలనలో స్వీకరించిన 1.25 కోట్ల దరఖాస్తులకు మోక్షం కల్పించాలని, వంద రోజుల తర్వాత కాంగ్రెస్ పప్పులు ఉడకవని హరీశ్ స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తన శక్తితో కాకుండా బీఆర్ఎస్ బలహీనతల వల్లే గెలిచిందని, బీఆర్ఎస్‌లో కొందరు సొంత పార్టీ అభ్యర్థులనే ఓడించారని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పార్టీలో ప్రక్షాళన జరగాలని, గ్రూపు తగాదాలకు స్వస్తి పలకాలని చెప్పారు. అభివృద్ధి ఎజెండాగా కాకుండా, ఇతర అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో కాంగ్రెస్ సఫలమైందని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు.

### జహీరాబాద్‌లో గెలుపుపై బీఆర్ఎస్ ధీమా

పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం ద్వారా బీఆర్ఎస్ బలోపేతమవుతుందని, లోక్‌సభ ఎన్నికల్లో జహీరాబాద్ స్థానాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ఆ పార్టీ నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు. జహీరాబాద్ లోక్‌సభ సన్నాహక సమావేశం అనంతరం మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ బీబీ పాటిల్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు మీడియాతో మాట్లాడారు. సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ మధుసూధనా చారి, ఎంపీ బీబీ.పాటిల్, ఎమ్మెల్యేలు మాణికరావు, చింత ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## కుప్పకూలిన చర్చి నిర్మాణ శ్లాబ్

### ఎనిమిది మందికి తీవ్ర గాయాలు

### చికిత్స పొందుతూ ఒకరి మృతి ..ఇద్దరి పరిస్థితి విషమం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల కేంద్రంలో నూతన చర్చి నిర్మాణ పనులు జరుగుతుండగా ప్రమాదవశాత్తు సెంట్రింగ్ డబ్బా కూలిపోవడంతో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. భవన శిథిలాల కింద మరో నలుగురు కూలీలు చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు అంతా ఉత్తరప్రదేశ్‌కు చెందినవారీగా పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు, ఆర్‌డిఒ ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను స్థానికుల నుంచి అడిగి తెలుసుకున్నారు.

## మే నెలాఖరు కల్లా సీతారామ కాలువల పనులు పూర్తి చేయాలి

### సత్తుపల్లి, పాలేరు టన్నెల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలి

### సీతారామ ఎత్తిపోతల పథకంపై ఉన్నతస్థాయి సమీక్ష లో మంత్రి తుమ్మల

టైమ్స్ అఫ్ వార్త - హైదరాబాద్



ఈ ఏడాది మే నెలాఖరు కల్లా సీతారామ కాలువల పనులు అన్నీ పూర్తి చేయాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమీక్షసందర్భంగా సీతారామ పనుల పురోగతి, చేపట్టాల్సిన కార్యాచరణపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మంత్రి తుమ్మల పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సాగు నీరందించే ఉద్దేశంతో చేపట్టిన సీతారామ ప్రాజెక్టుపై సుదీర్ఘంగా సమీక్షించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరారవు మాట్లాడుతూ..పెండింగ్ లో ఉన్న సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల అధికారులకు ఆదేశాలుజారీ చేశారు. అనుకున్న స్థాయిలో పనుల్లో వేగం పెంచితే ఈ ఏడాదిలోనే వైరా ప్రాజెక్టు, లంకాసాగర్, ఎన్నెస్పీ ఆయకట్టులోని సుమారు లక్షా 60 వేల ఎకరాలకు సాగు నీరు అందించే విధంగా పనులు పూర్తి చేయాలి. ఇప్పటికే ప్రాజెక్టుకు సుమారు రూ.7500 కోట్లు ఖర్చు చేశారని అన్నారు. సీతారామ ప్రాజెక్టు కు సంబంధించి మూడు పంప్ హౌజ్ లు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. ఏన్కూరు వద్ద లింకు కెనాల్ పనులకు టెండర్లు పూర్తి చేసి పనులు మొదలుపెట్టి వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సుమారు రూ.70 కోట్లతో ఈ పనులుపూర్తి చేస్తే వచ్చే సీజన్ లోనే వైరా ప్రాజెక్టు, లంకసాగర్, బేతుపల్లి పరిధిలో ఆయకట్టు కు నీరందించే అవకాశం ఉందన్నారు. ఇటీవల గండుగుల పల్లిలో జరిగిన సమావేశంలో సమీక్షించిన అంశాలను ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి మంత్రి తుమ్మల తీసుకెళ్లగా..సంబంధిత పనులను దశల వారీగా ప్రాధాన్యతను బట్టి పూర్తిచేసి మే నెలాఖరు కల్లా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. యాతాలకుంట భూసేకరణ పూర్తయితే సత్తుపల్లి టన్నెల్ ద్వారా లంకసాగర్, బేతుపల్లి కెనాల్ కు ఈ సీజన్ లోనే సాగునీరు అందించే అవకాశం ఉందని తుమ్మల తెలిపారు. సీతారామ కాలువల పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మే నెలాఖరు కల్లా అన్ని ప్రాంతాల్లో కాలువల నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు.ఏన్కూరు వద్ద కాలువ పనులు పూర్తి చేస్తే..అక్కడి నుంచి వైరా ప్రాజెక్టుకు లింకు కెనాల్ కలిపే పనులు చేపట్టవచ్చని ..ఈ పనులకు సంబంధించి వెంటనే టెండర్లు ఆహ్వానించాలని నీటి పారుదల శాఖ అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు. ఈ పనులు పూర్తయితే..సీతారామ ద్వారా నీరు ఎన్నెస్పీ ఆయకట్టుకు నీరు అందించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. లింకు కెనాల్ పనులు పూర్తి చేస్తే..వైరా జర్వాయర్ తోపాటు లంకాసాగర్ కు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. సత్తుపల్లి ట్రంకు కెనాల్ కు సంబంధిచి భూ సేకరణకు చెల్లించాల్సిన రూ.12కోట్లు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ నిధులు చెల్లించి వెంటనే పనులు చేపడితే యాతాలకుంట ట్రంకు పనులు పూర్తి చేయవచ్చని సూచించారు. అదేవిధంగా పాలేరు టన్నెల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాలేరు టన్నెల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు సైతం నీరు అందించే అవకాశం ఉంటుందని అధికారులకు సూచించారు. పై పనులన్నీ పూర్తి చేస్తే వైరా రిజర్వాయర్ కింద లక్షా 60 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించవచ్చని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూశాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెలలోనే మోదీ సభలు

(మొదటి పేజీ తరువాయి)..

సహ ఇన్‌చార్జ్ అరవింద్ మీనన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వివిధ అంశాలపై చర్చించారు. ఓటర్ల దగ్గరకు వెళ్లాలని, వారికి కేంద్ర ప్రభుత్వ విధానా లు, చేసిన, చేస్తున్న అభివృద్ధిపై వివరించాలని నిర్ణయిం చారు. ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన పది కమిటీలతో సమావేశమయ్యారు. ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని సునీల్ బన్సల్ ఆశాభావం వ్యక్తం చేశారు. పది కమిటీలు కేంద్ర నాయకత్వం సూచించిన విధంగా పనిచేస్తే, రాష్ట్రంలో పది లోక్‌సభ స్థానాలు కైవసం చేసుకోవడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. నవ యువ ఓటర్ల కమిటీ, వికసిత్ భారత్ కమిటీ, శ్రీరామ మందిర్ దర్శన కమిటీ, లాభార్తి(లబ్ధిదారుల)అభియాన్ కమిటీ, మహిళ, స్వచ్ఛంద సంస్థల కమిటీ, గావ్ చలో, బస్తీ చలో తదితర కమిటీలతో సమావేశమయ్యారు.

### నేడు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం..

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో భాగంగా సోమవారం లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఎంపీలు డాక్టర్ లక్ష్మణ్, బండి సంజయ్, సోయం బాపూరావు, ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ఆఫీసు బేరర్స్ పాల్గొంటారు.

## జమిలి ఎన్నికలు అప్రజాస్వామికం

న్యూఢిల్లీ : దేశంపై జమిలి ఎన్నికలను రుద్దేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై సీపీఐ(ఎం) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ విధానం పార్లమెంటరీ ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ఆరోపించింది. 'ఒకే దేశం ఒకే ఎన్నిక'పై కేంద్రం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీకి ఈ మేరకు ఆదివారం ఓ లేఖ రాసింది. కమిటీ కార్యదర్శిని ఉద్దేశిస్తూ రాసిన లేఖలో పలు అంశాలను ప్రస్తావించింది.

## బంగ్లా ఎన్నికలు హింసాత్మకం

### పలు ప్రాంతాల్లో ఘర్షణలు, కాల్పులు

### పలువురికి గాయాలు.. పోలింగ్‌కు ముందే అలజడి మొదలు


### 14 పోలింగ్ స్టేషన్లు, రెండు స్కూళ్లకు నిప్పు.. ఓట్ల లెక్కింపు ప్రారంభం..

### నేడు ఫలితాలు.. ఎలక్షన్‌ను బహిష్కరించిన ప్రధాన ప్రతిపక్షం బీఎన్‌పీ

### ప్రధాని పీఠం మళ్లీ షేక్ హసీనాకే దక్కే అవకాశం



ఢాకా : బంగ్లాదేశ్‌లో 12వ సాధారణ ఎన్నికలు ముగిశాయి. పోలింగ్‌కు ముందు, జరుగుతున్న సమయంలోనూ అలజడి వాతావరణం నెలకొన్నది. దీంతో అక్కడ అత్యల్ప ఓటింగ్ శాతం నమోదైంది. ప్రధాన ప్రతిపక్షం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఎన్నికలను బహిష్కరించటంతో ఆ దేశ ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ ఏర్పాటు కోసం మొత్తం 300 స్థానాలకు గానూ 151 స్థానాలను దక్కించుకోవాల్సి ఉంటుంది. పోలింగ్ రోజు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు, అభ్యర్థుల మద్దతుదారుల మధ్య ఘర్షణలు, కాల్పుల ఘటనలు నమోదయ్యాయి. ఇలాంటి ఘటనల్లో పలువురు గాయపడ్డారు. పోలింగ్ ప్రారంభం కావటానికి ముందు కొందరు 14 పోలింగ్ స్టేషన్లు, రెండు స్కూళ్లకు నిప్పంటించారు. బీఎన్‌పీ ఎన్నికల బహిష్కరణకు పిలుపునివ్వటం, హింసాత్మక ఘటనల నేపథ్యంలో సాధారణ ఎన్నికల కోసం అధికారులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పోలింగ్ స్టేషన్ల వద్ద సాయుధ బలగాలు గస్తీ కాశాయి.ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 4 గంటలకు ముగిసింది. పోలింగ్ ప్రారంభమైన తర్వాత ఢాకాలోని ఒక పోలింగ్ కేంద్రంలో ప్రధాని షేక్ హసీనా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 3 గంటల వరకు దేశవ్యాప్తంగా కేవలం 27.15 శాతం పోలింగ్ నమోదైందని బంగ్లాదేశ్ ఎన్నికల సంఘం తెలిపింది. ఎన్నికల అవకతవకల నేపథ్యంలో ఏడు పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్‌ను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. మూడు కేంద్రాల్లో పోలింగ్‌ను మొత్తానికే రద్దు చేయటం గమనార్హం. ఛత్తోగ్రామ్, జమాల్‌పూర్, ఢాకాతో పాటు పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు నమోదయ్యాయి. ఈ ఘటనల్లో పలువురు గాయపడ్డారు. ఢాకాలోని హజారీబాగ్‌లో ఒక పోలింగ్ స్టేషన్ సమీపంలో రెండు పెట్రోల్ బాంబులు పేలాయి. ఈ ఘటనలో ఒక చిన్నారి సహా నలుగురు గాయపడ్డారు. ఈ ఎన్నికలను ప్రధాన ప్రతిపక్షం బీఎన్‌పీ ఇప్పటికే బహిష్కరించింది. ఈ ఎన్నికల్లో అధికార అవామీ లీగ్ పార్టీ ఎన్నికల్లో ఉద్దేశపూర్వకంగా డమ్మీ క్యాండిడేట్లను నిలిపిందనీ, షేక్ హసీనా ఉండగా ఎన్నికలు సాఫీగా జరగబోవని బీఎన్‌పీ చీఫ్, మాజీ ప్రధాని ఖలేదా జియా ఆరోపించారు. ప్రధాన ప్రతిపక్షం లేకుండానే ఎన్నికలు జరగటంతో బంగ్లాదేశ్ ప్రధాని పీఠం మళ్లీ షేక్ హసీనాకే దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆమె నేతృత్వంలోని అవామీ లీగ్ వరుసగా నాలుగోసారి విజయం సాధిస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ ఇదే జరిగితే.. అవామీ లీగ్ బంగ్లాదేశ్‌లో ఇప్పటి వరకు ఐదు సార్లు అధికారాన్ని దక్కించుకున్న పార్టీగా నిలవనున్నది. బంగ్లాదేశ్‌లో మొత్తం 300 స్థానాలకుగానూ 299 సీట్లకు ఓటింగ్ జరిగింది. కొన్ని కారణాలతో ఒక స్థానానికి ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఈ ఎన్నికల్లో 28 రాజకీయ పార్టీల నుంచి 1500 మంది, 436 మంది ఇండిపెండెంట్లతో మొత్తం 1970 మంది పోటీ చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను మొదలు పెట్టినట్టు అధికారులు తెలిపారు. నేడు (సోమవారం) ఫలితాలు వెల్లడయ్యే అవకాశం ఉన్నదని ఎన్నికల సంఘం వెల్లడించింది. దేశవ్యాప్తంగా మొత్తం 11.96 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉండగా, ఎన్నికల కోసం 42 వేలకు పైగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు బంగ్లాదేశ్ ఎన్నికల సంఘం తెలిపింది.



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేవాదాయశాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో గల ప్రసిద్ధ కొమురవెల్లి మల్లిఖార్జునస్వామి ఆలయ కల్యాణం అంగరంగ వైభవంగా సాగింది. మండపంలో దేవాదాయ శాఖ నిర్వహించిన కల్యాణమహోత్సవంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రవాణా బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు స్వామి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తళంబ్రాలను సమర్పించి ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె. పాటిల్, మేడ్చల్ ఎంఎల్ఏ , మాజీ మంత్రి చేమకూర మల్లారెడ్డి సహా వేలాది మంది భక్తులు కూడా హాజరైనారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948189066